## క్లుప్తంగా

### స్వీయ రక్షణ మెళకువలతో మేలు


శిక్షణ పొందుతున్న బాలికలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నేటి పరిస్థితుల్లో బాలికలు స్వీయరక్షణలో మెళకువలు తెలుసుకోవాలని, అవి వారికి ఎంతగానో ఉపయోగపడతాయని కుంగ్‌ఫూ శిక్షకుడు ఆర్ వేణుగోపాల శ్రీనివాస్ అన్నారు. స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో బుధవారం బాలికలకు స్వీయ రక్షణ మెళకువల్లో ఉచిత శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. వేసవి సెలవుల్లో బాలికలకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని, బాలికలకు శరీర ధృఢత్వానికి సంబంధించిన వ్యాయామాలు, మానసికంగా ధృఢంగా ఉండడానికి అవసరమయ్యే ధ్యాన, యోగ, కుంగ్‌ఫూల్లో ఈ నెల 15 వరకు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు.

### సీఆర్‌ఆర్ విద్యార్థినులకు అభినందనలు


విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులను బుధవారం స్థానిక సీఆర్‌ఆర్ మహిళా కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథ రావు, ప్రిన్సిపాల్ శైలజ, సిబ్బంది అభినందించారు. బెంగళూరుకు చెందిన కారిగో కంపెనీ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ జాబ్ రోల్ కోసం ఏప్రిల్ 23న వర్చువల్ డ్రైవ్ నిర్వహించగా తమ విద్యార్థినులు ఐదుగురు, ఏప్రిల్ 29న ఏలూరులోని ఓటీపీ టెక్నాలజీస్ సంస్థ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ లాజిస్టిక్స్ జాబ్ రోల్ కోసం నిర్వహించిన డ్రైవ్‌లో 28 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పి.శైలజ తెలిపారు.

### కార్మికులకు ఉచిత న్యాయ సహాయం


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్): కార్మికులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుందని డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి కె.రత్నప్రసాద్ చెప్పారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన కార్మికుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల పొందడంలో అవసరమైన సాయం డీఎల్‌ఎస్‌ఏ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన లేదా పాక్షికంగా లేదా శాశ్వతంగా అంగవైకల్యం పొందితే సంబంధిత యాజమాన్య సంస్థలు పరిహారం అందించాలన్నారు. కార్మికుల వివరాలను ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వాలు అందించే పరిహాలు, పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. కార్మికుల పిల్లల విద్యాభ్యాసానికి, వారి వివాహాలకు ఆర్థిక సాయం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కూనా కృష్ణారావు, కట్టా సత్యనారాయణ, కారంశెట్టి రమేష్ బాబు, పి.రత్నరాజు, ఏపీఎస్ ఆర్టీసీ సిబ్బంది ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన జనాభిమానం

● ఏలూరులో రోడ్లపై కిక్కిరిసిన జనం ● జగనన్న సాంగ్స్‌కు స్టెప్పులేసిన మహిళలు, యువత


ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో యువత మోటారు సైకిల్ ర్యాలీ


ఎప్పటికీ మీరే సీఎం అంటూ ప్లకార్డు ప్రదర్శిస్తున్న అభిమాని


మహిళలు, అభిమానులతో సభకు వస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీనివాస్


సీఎం జగన్, దివంగత వైఎస్సార్ చిత్రపటాలతో అభిమానులు



సీఎం జగనన్న చిత్రపటంతో యువతి

బస్సులో వెళుతున్న సీఎం జగన్‌ను చూస్తున్న యువత, అభిమానులు



సీఎం సభ వద్ద వైఎస్సార్ సీపీ క్లస్టర్–3 అధ్యక్షుడు మైబాబు, నాయకులు


సీఎం సభకు తన కుమారుడితోపాటు వచ్చిన అభిమాని

ఏలూరు టౌన్: జనం గుండెచప్పుడు. సీఎం జగనన్న రాకతో ఏలూరు ప్రజలతో కిక్కిరిసిపోయింది. జగన్మోహనుడి సమ్మోహనంతో జనానికి ఎండవేడి సైతం కష్టంగా అనిపించలేదు. మండిపోతున్న వేడిలోనూ జగనన్న సాంగ్స్‌కు యువత, మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏలూరులో మేమంతా సిద్ధం సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావటంతో ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ నుంచి కోర్టు సెంటర్ వరకు ప్రధాన రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. తమ అభిమాన నాయకుడు జగన్‌ను చూసేందుకు ప్రజలు అమితాసక్తిని చూపించారు.

**వైఎస్సార్ సీపీలో జోష్**

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభ వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో మరింత జోష్‌ను నింపింది. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆధ్వర్యంలో నగరంలోని ప్రతి డివిజన్ నుంచీ మహిళలు, యువత, పార్టీ క్యాడర్ భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభ వద్ద సీఎం జగన్‌ను చూడగానే యువత జై జగన్.. జై జగన్ అంటూ నినదించారు. మేమంతా సిద్ధం అంటూ సీఎం జగన్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ, పార్టీ జెండాలను ఎగురవేస్తూ అభిమానం చాటుకున్నారు.

**జగనన్నను చేసేందుకు ఆసక్తి**

సీఎం జగన్‌ను చూసేందుకు యువత, విద్యార్థులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎగబడ్డారు. జగన్ సీఆర్‌ఆర్ కాలేజీ గ్రౌండ్స్ నుంచి సభా ప్రాంగణం వద్దకు రాగానే ఒక్కసారిగా జనంలో ఉత్సాహం వెల్లువెత్తింది. ప్రసంగం అనంతరం ఆయన బస్సులో వెళుతూ ఉండగా ఫైర్‌స్టేషన్ సెంటర్ నుంచి హెలీప్యాడ్ వరకు యువత, అభిమానులు పరుగులు తీశారు. జనం సైతం రోడ్ల వెంబడి నిలబడి ఫొటోలు, వీడియోలు తీస్తూ సీఎం జగన్ పట్ల వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు.

**జగన్ సాంగ్స్‌కు డ్యాన్సులు**

మేమంతా సిద్ధం సభ ప్రారంభానికి ముందు సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలోని సాంగ్స్‌కు జనం నృత్యాలు చేశారు. అన్నా.. నువ్వే గెలిచేది యుద్ధం.. గిరాగిరా తిరుగుతోంది ఫ్యానూ.. అంటూ పాటలు రాగానే.. మహిళలు సైతం డాన్సులు చేస్తూ జగన్ పట్ల తమకున్న ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు. చిన్నారులు సైతం తండ్రి భుజాలపై ఉంటూ వైఎస్సార్ సీపీ జెండాలతో సందడి చేశారు.


సీఎం జగన్ సభ వద్ద నృత్యం చేస్తున్న చిన్నారి


ముఖ్యమంత్రి జగన్‌ను చూసిన ఆనందంలో మహిళలు


ముఖ్యమంత్రి జగన్‌ను చూసేందుకు వచ్చిన ప్రజలు

**సంబరాలు**

నగరంలోని 50 డివిజన్ల నుంచి భారీఎత్తున వైఎస్సార్ సీపీ నేతలు, క్యాడర్, అభిమానులు సభకు హాజరయ్యారు. ప్రతి డివిజన్ నుంచి పెద్దసంఖ్యలో జనం సభకు తరలివచ్చారు. యువత మోటారు సైకిళ్ల ర్యాలీ చేస్తూ సభా ప్రాంతానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు తీన్మార్, డప్పులతో నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఏలూరు నియోజకవర్గానికి చెందిన నాయకులంతా సభకు హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ ఏలూరు నగర అధ్యక్షుడు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు నున్న స్వాతిశ్రీదేవి, పార్టీ క్లస్టర్–3 అధ్యక్షుడు మంచెం మైబాబు, క్లస్టర్–1 అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్, కార్పొరేటర్లు, డివిజన్ స్థాయినేతలు హాజరయ్యారు.

## ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి


ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్, ఎన్నికల పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్

ఏలూరు (మెట్రో): రెండోదశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ ప్రక్రియ బుధవారం ఏలూరు కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ సమక్షంలో నిర్వహించగా, పలువురు అభ్యర్థులు, వారి ప్రతినిధులు హాజరయ్యారు. ఏలూరు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఒక అనుబంధ పోలింగ్ స్టేషన్‌తో కలిపి 1,744 పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీటిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నూజివీడులో 286, పోలవరం (ఎస్టీ)లో 284, చింతలపూడి (ఎస్సీ)లో 273, దెందులూరులో 239, కైకలూరులో 235, ఉంగుటూరులో 214, ఏలూరులో 213 పోలింగ్ కేంద్రాల వారీగా ఆన్‌లైన్ ద్వారా ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు. కార్యక్రమంలో డీఆర్వో డి.పుష్పమణి, నోడల్ అధికారి కె.వెంకటేశ్వరరావు, జిల్లా ఎన్ఐసీ అధికారి శర్మ పాల్గొన్నారు.

## సీఎం జగన్ సిద్ధం సభకు పటిష్ట భద్రత


సీఎం సభా స్థలం వద్ద అధికారులకు సూచనలిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు టౌన్: ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సభా స్థలాన్ని పరిశీలించారు. ఎస్పీ డి.మేరీప్రశాంతి ఆధ్వర్యంలో సభా స్థలంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోలీస్ అధికారులు సమర్థవంతంగా పనిచేశారు. ఏలూరు సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద నుంచీ ఫైర్‌స్టేషన్ సెంటర్, కోర్టు సెంటర్, జీజీహెచ్ రోడ్డుల్లోనూ బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చేశారు.

## జగన్‌ను మరోసారి సీఎంను చేద్దాం


దొండపాడులో ప్రచారం చేస్తున్న పార్టీ సీనియర్ నేత రామచంద్రరావు, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు రూరల్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదవేగి మండలం దొండపాడులో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని వివరించారు. బడుగు, బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచారని చెప్పారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి సౌకర్యం కల్పించారని వివరించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి బాట పట్టిందన్నారు. కుల, వర్గ బేధాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. టీడీపీ, జనసేన నాయకుల అసత్యాలు నమ్మవద్దని సూచించారు. జగన్ ప్రభుత్వం ఏర్పడితేనే పథకాలు కొనసాగుతాయన్నారు. ఇంటింటా సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొఠారు రామచంద్రరావు, టీటీడీ బోర్డు సభ్యుడు నెరుసు నాగసత్యం, జెడ్పీటీసీ సభ్యులు పెనుమాక విజయ్‌బాబు, నిట్టా లీలాకాంతం, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

**ఏసీ బస్సులు..**

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 29 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.30 | 41 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.00 | 42 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 17 |

**సూపర్ లగ్జరీ**

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.45 | 4820 | 20 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.15 | 4822 | 33 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 25 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 24 |
| ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4802 | 28 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం | 20.30 | 4800 | 26 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం | 21.00 | 4804 | 32 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 22 |
| ఏలూరు -తిరుపతి | 16.00 | 4830 | 33 |


ఎన్నికల ప్రచారానికి ఏలూరులో వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, తన సోదరి ఏడో డివిజన్ కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యమిది. - ఏలూరు టౌన్

### ఘనంగా ధ్వజారోహణం

ద్వారకాతిరుమల: శ్రీవారి దత్తత ఆలయమైన లక్ష్మీపురంలోని శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోణ వేడుక బుధవారం రాత్రి నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీనివాసుని దివ్యకల్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని ఈ వేడుక నిర్వహించారు. ఉదయం ఆలయంలో కల్యాణ మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం


ఆశ్రం మెడికల్ కాలేజ్ వద్ద మేడే వేడుక

ఏలూరు (టూటౌన్): ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఏలూరు నగరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఆరుణ పతాకాన్ని నాయకులు ఎగురవేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆశ్రం మెడికల్ కాలేజ్ వద్ద ఆటో డ్రైవర్లు జెండాను ఆవిష్కరించారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సూరిబాబు, జె.గోపి మాట్లాడారు.

● మతోన్మాద, ప్రైవేటీకరణ విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపు నిచ్చారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో రవి మాట్లాడారు. శ్రామిక వర్గం లేకపోతే సమాజంలో ఎవరికి తిండి, బట్ట, నివాసం తదితర సౌకర్యాలు దొరకవన్నారు. నాయకులు పి.కిషోర్, బి.జగన్నాథరావు, వీవీవీఎన్ ప్రసాద్, టీపీఆర్ దొర, అరుణ కుమారి, టీకే రావు, పి.వెంకట రమణ, కె.రామాంజనేయులు, ఎం ఇస్సాక్ పాల్గొన్నారు.

● ఇఫ్టూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వైఎంహెచ్ఏ హాల్ సెంటర్, అశోక్ నగర్, పవరుపేట స్టేషన్, ఆదివారపుపేట, పాత బస్టాండ్, కన్నయ్య పార్కు, గజ్జలవారి చెరువు ఏరియా, జ్వాల పరమేశ్వర్ కాలనీ, కందుల సూర్య పార్కు తదితర ప్రాంతాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. ఇఫ్టూ నాయకులు బద్దా వెంకట్రావు, ఘడసాల రాంబాబు, మంగం అప్పారావు మాట్లాడారు.